
# చెట్టు నీడ

**వేగి రామచంద్రరావ్**



**అది** పెద్దాసుపత్రి.

అల్లదీ ఆర్థోపెడిక్ వార్డు. సందడిగా ఉందా రోజు.

వికలాంగులైన ఆ వార్డు పేషెంటు ఎటండర్స్‌తోపాటు వాటర్ సప్లై సమంగా లేని కారణాన మిగిలిన వార్డుల వాళ్ళుకూడా జీవధారల్లాంటి ఆ వార్డు పైపులమీదకి విరుచుకు పడడంతో ఎంతో సందడిగా ఉందా రోజు.

'ఎదుటవాని అవసరాన్ని తొక్కిపెట్టి, తమ అవసరాన్ని తీర్చేసుకోవాలనుకునే మానవ దౌర్బల్యం". నీళ్ళకోసం ఒకరినొకరు తోసుకుంటున్న గుంపు దగ్గర స్పష్టంగా కనిపిస్తుండడంతో ఇంకా ...ఇంకా...సందడిగా ఉందారోజు.

సందడంతా వాళ్ళకే అన్నట్లు, తన కేమీ పట్టనట్లు స్టెరిలైజింగ్ రూమునుండి ఇంజక్షన్ బాక్సుతో వస్తున్న నర్స్ తన దారి కడ్డంగా ఉన్న వాళ్ళని కసురుకుంటూ దారి చేసుకొని లోపలికి వెళ్ళిపోయిందే తప్ప, అది రోగులుండే చోటని, సాధ్యమైనంత ప్రశాంతంగా ఉంచాలని తెలిసి కూడా పట్టించుకోలేదు. ఎందుకంటే, ఎన్ని గట్టి చర్యలు తీసుకుంటున్నా, ఆ వార్డు పేషెంట్సుతో పాటు 'ధర్మం' కూడా కుంటి నడకే నడుస్తుండడం వలన.

'అమ్మా' అన్న దీనమైన పిలుపు విని ద్వారంవెపు చూసిన నర్స్ "డాక్టరుగారు ఇంకా రాలేదు, తాతా! వచ్చేకమేమే డిస్చార్జి చేసేస్తాం కదా! ఇలా ఎందుకు పదే పదే రావడం?" అంది వీలయినంత సౌమ్యంగా హెచ్చరిస్తూ, అవతలి వ్యక్తి తను వచ్చిన దెందుకో చెప్పకముందే.

ఆ దీనమైన పిలుపు మరెవరిదో కాదు. రెండు సంవత్సరాలు పైచిలుకుగా ఆ వార్డులో ఉంటూ, వార్డు బోయ్‌నుండీ హాస్పిటల్ సూపరింటెండెంట్ వరకు చిరపరిచయుడైన మల్లన్నదే ఆ పిలుపు. అంతవరకూ ఒంటికాలిపై మోపిన తన ఎముకల గూడు భారాన్ని డాక్టర్లిచ్చిన కర్రల సహాయంతో కదిల్చి మౌనంగా సాగిపోసాగాడు నర్స్ చెప్పింది విన్నాక.

మల్లన్న పుట్టు కుంటివాడు కాదు. మోటార్‌బైక్ ఏక్సిడెంట్లో కాలు విరిగి, ఆ వార్డు చేరిన మల్లన్న ముందూ, వెనకా ఎవరూ లేని వాడని తెలియగానే ఇంజక్షన్స్‌తోనే విరిగిన ఎముకల్ని అతకాలని పరిశోధన చేస్తున్న ఛీఫ్ తన ప్రయోగానికి మల్లన్నే ఆలంబనగా వాడుకున్నాడు ఆఖరి జంతువుగా.

పరిశోధన విజయవంతమయిందో, లేదో గాని, మల్లన్న కాలుమాత్రం బాగవలేదు సరికదా, ఏకంగా తీసెయ్యాల్సి వచ్చింది. దానికి కారణం మల్లన్న అశ్రద్ధేనని చెప్పాలి. చికిత్స మధ్యలో గోడదూకి పారిపోదామనుకున్న ప్రయత్నం, మానుతున్న గాయాన్ని రేపి, సెప్టిక్‌గా మార్చి మరింక కాలులేకుండా చేసింది.

అలా ఎందుకు చేశావని తనని నిలదీసిన వాళ్ళందరికీ, "ఎల్లిపోవాల. ఎల్లి నా గైరమ్మని సూస్కోవాల" అని ముక్తసరిగా సమాధానమిచ్చేవాడు. ఆ గైరమ్మ ఎవరో, ఎక్కడుందో తెలుసుకోవాలనుకునేవాళ్ళకు ప్రయాసే మిగిలేది. మల్లన్నతో ఎక్కువ చనువుగా ఉండే ఆ నర్స్ ఉండలేక ఒక రోజు "తాతా! ఎప్పుడూ గైరమ్మా, గైరమ్మా అని నీవు కలవరించడమే గానీ, నిన్ను చూడడానికి ఒక్క రోజూ రాలేదేమి నీ గైరమ్మ?" అని అడిగితే దానికి సమాధానంగా "అది రానేదమ్మా. దేవుడు దానికా బాగ్గాన్నివ్వనేదు. నే పోతే నన్నిడిసి సిటలైసుంతాదా?" అంటూ ఏడ్చేటంతటి పని చేశాడు మల్లన్న. దాంతో, "పాపం! ఆ గైరమ్మ పుట్టు కుంటిది గాబోలు. కుంటిదానికి నీడగా ఉన్న ఈ ఒక్కణ్ణికూడా కుంటివాడుగా చేయడంలో ఆ భగవంతుని లీలల్ని ఎలా అర్థం చేసుకోవాలో వాడికే తెలియాలి!" అని భగవంతుని మీద కాస్త నిష్ఠురంగాను, మల్లన్నమీద సాటిమనిషిగా కాస్త సానుభూతితోను నాలుగు మాట లనుకొని ఊరుకొంది మరింకెప్పుడూ ఆ ప్రస్తావన తీసుకురాకుండా.

కాస్త సేపు పోయాక డ్యూటీ డాక్టర్ రాసిచ్చిన డిస్చార్జి స్లిప్ తీసుకువెళ్ళి మల్లన్నకి అందించగానే 'అధికార పార్టీ టికెట్ పొందిన అనామక రాజకీయ నాయకుడి'లా తెగ సంబరపడిపోతూ కర్రల్నికూడా మరిచి లేవబోయి తూలిన మల్లన్నను ఒడిసి పట్టుకొని "మళ్ళీ నెల పోయాక రావాలి- గుర్తుంచుకో" అంటూ ఎంత వద్దంటున్నా వినకుండా ఓ రూపాయి నోటుకూడా చేతిలో పెట్టింది నర్స్.

రేడియోజికల్ థియేటర్ పక్కగుండా మెయిన్ గేటు చేరుకునేసరికి సమయం ఉదయం తొమ్మిదే అయినా, హాస్పిటల్ టవర్ క్లాక్‌మాత్రం పన్నెండును సూచిస్తోంది. దానిమీద గౌరవంకొద్దీ అన్నట్లు ఎండకూడా నిప్పులు చెరిగేస్తోంది. గేటు దగ్గర చెట్టు నీడలో కాస్సేపాగి చెవ్విరకనున్న సగం



ర్లు తిప్పించి, ఆనక కా ʻనంత 'తీర్థాన్ని" మరి కా ʻనంత 'పెసాదాన్ని' సేతిలో పెట్టేసరికి సర్కారోళ్ల రికార్డుల్లో గైరమ్మతల్లి రాబడి తిరగబడిపోయి, ఏకంగా సెర్మనుగోడి దొంగ బోరువాల్లో కెక్కిపోయింది..." అని చెప్పడం ముగించి దారితీశాడు ఆ భిక్షగాడు.

భిక్షగాడి మాటల్ని పూర్తిగా విన్న మల్లన్న రక్తం కుతకుతలాడసాగింది. తనెంతో పవిత్రంగా చూసుకొనే గైరమ్మ, తన జీవితంలో వలపు జల్లులు కురిపించి కనుమరుగైపోయిన గైరమ్మ జ్ఞాపకార్థం ఎంతో పదిలంగా చూసుకుంటున్న ఆ గైరమ్మ చెట్టు, వో స్వార్థపరుడు వ్యాపార వస్తువుగా మార్చి సొమ్ము చేసుకుంటున్నాడనేసరికి ఆవేశంతో రక్తం కుతకుతలాడసాగింది. తన స్వాధీనంలో ఉండి, ఎప్పటిలాగే తనక్కడ కాలం గడపొచ్చనే ఆశతో వచ్చిన మల్లన్నకు తన చేయి జారిపోయి, పరాయివాడి పరమైనట్లు తెలియగానే దుఃఖం తెరలు తెరలుగా రాసాగింది. కోపంతో అణువణువు దహించేస్తుంటే, ఆ చైర్మనుమీద తన ప్రతీకారాన్ని తీర్చుకోవాలని, వాడి కళ్ళు తెరిపించి సరైన గుణపాఠం చెప్పాలని నిర్ణయించుకొని అక్కడే అలా నిల్చొన్న మల్లన్న రోడ్డుమీదకు వంగి ఉన్న వేపకొమ్మ నొకదానిని రోడ్డున పోయేవా డొకడు తెంపడంతో ఆవేశంగా వాడిమీదకి రెండడుగులు వే ʻసి 'నా కిక్కడ నిల్సోడానికే సోటు లేనపుడు, ఇది నాదీ అని సెప్పుకొనే దారే లేనపుడు, దీనిమీద సెయ్యే ʻసినోణ్ణి మాత్రం ఏటనగల్ను? ఇది నా మునుపటి గైరమ్మే అయితే, నాను మునుపటి మల్లన్ననే అయితే, 'గంగులుగోడికి బుద్ధి సెప్పినట్లు ఆడికీ బుద్ధి సెప్పనూ?!...' అని ఆగిపోయిన మల్లన్న మదిలో గతంలో జరిగిన సంఘట నొకటి గుర్తుకు రాగా అప్రయత్నంగా గతంలోకి జారిపోయాడు.

×× ×× ××

సూర్యు డుదయించడంతో లోకానికి తెల్లవారింది.

'లోకానికి' అంటే, ఖరీదైన మేడల్లో అతిమెత్తని కుషన్ పరుపులమీద, ఏనుగుల్లాంటి తమ శరీరాల్ని పరుండబెట్టిన బడాబడా బాబులకే తెల్లవారింది. ఆ మేడల నీడల్లోనూ, ఆ మేడల కయ్యే ఖర్చులో ఆవగింజంతయినా అవని పూరి గుడిసెల్లోనూ బ్రతుకు లీడుస్తున్న నిర్భాగ్యులకి తెల్లవారడంలేదు. కొన్ని వేల మార్లు సూర్యు డుదయిస్తున్నప్పటికీ కరగని ఆ కారుచీకటి వాళ్ళ జీవితాల్లో ʻస్థిరంగా నిలిచిపోతూ తెల్లవారిందనే భావనే కలగనివ్వటంలేదు. ఎప్పుడూ చీకటిలోనే బ్రతికే వాళ్ళ బ్రతుకులు ఏకంగా తెల్లవారిపోతున్నాయే మోగాని, వాళ్ళ నికృష్ట దారిద్ర్య జీవితాలపై వెలుగు విరజిమ్మబడి ప్రభావితం కావడంలేదు.

లోకంలో ఉన్న కొన్ని మిలియన్ల కూలిపేటల్లో మెట్టమీది కూలిపేటకూడా లెక్కలోకొస్తాది. కూలిపేటకి సరిగ్గా సెంటర్లో గైరమ్మ వేపచెట్టుంది. దానికి నలువక్కలూ గుడిసెలు ఆ వేపచెట్టుకు బాడీ గార్డుల్లా. అక్కడక్కడ దూరంగా కొన్ని మేడలు, మరికొన్ని పెంకుటిళ్లు తప్ప, ఇప్పుడున్నంత జనసంచారం లేని రోజులన్న మాట అవి.

రోజూ చూస్తున్నట్లుగానే సూర్యు డుదయించడంతో, కాలకృత్యాలన్నీ ముగించుకొన్నాక, అలవాటుగా వేపచెట్టు మొదల నీళ్ళు జల్లి, వేపచెట్టుకి పసుపు రా ʻసి, బొట్టు పెట్టి దండం పెట్టుకుంటున్నాడు మల్లన్న. పక్షవాతొచ్చి పడి భార్య చనిపోయిన దగ్గరనుండి అలా దండం పెట్టుకోవడం మల్లన్న వంతయింది. ఆ చెట్టు మొదలే ప్రాణాలు విడిచిన మల్లన్న భార్య గైరమ్మ చివరి కోరికగా కోరుకున్నది కూడా అదే. ఏ వేళప్పుడయినా తనని మరిచిపోయినా ఫరవాలేదంది గానీ, అలా పూజ చేస్కోవడం మానీవద్దంది. అప్పటినుండి చనిపోయిన తన గైరమ్మని ఆ వేపచెట్టులోనే చూసుకుంటూ దాన్ని అతి పవిత్రంగా పెంచుకొస్తున్నాడు. అందుకే మల్లన్న ఎన్ని పనులున్నా ముం దా పని చెయ్యనిదే మరే పని చెయ్యడు.

దండం పెట్టుకోవడం అయిపోయాక, ఆ చెట్టు క్రిందే పనిచేసుకొనే రాముడికి సహాయం చేయడం మల్లన్న చే సే రెండవ పని. కుటుంబ నియంత్రణ గురించి లోకం అంతా కలి ʻసి కోడై కూస్తున్నా వినిపించుకోకుండా గంపెడు పిల్లల్ని కని, జూనియర్ తలారి రాముడే అయ్యాడు ఆ రాముడు. ఆపరేషను చేస్కొని, గుడిసెలో కూర్చుంటే గంజెలా వస్తాది? అనే ఎదురు ప్రశ్నతో పాటు, ఆపరేషన్ చేస్కోవడం ప్రకృతిపరంగా పాపం అంటాడు. దేవు డెంతమందిని రా స్తే అంత మందినీ కనాల్సిందే అంటాడు. కారునల్లగా ఉండే ఈనలతో బజారు బుట్టల్ని, పూలసజ్జల్ని, ఎలుకల బోనుల్ని తయారుచేయడం రాముడికి దినచర్య అయితే, వాటికి ʻసిల్వర్ పెయింట్ పూ ʻసి మెరుగులు దిద్దడం మల్లన్న చే సే సహాయం.

అలవాటుగా రంగు రాస్తున్న వాడల్లా ఆగి,

9-1-85

"ఒరే, రాముడూ, రంగు రాయింగానే ఇదెలా మెర్సిపోతుందో సరిగ్గా సెప్పొర్రా..." అన్నాడు చేతిలోని పూలసజ్జను చూపిస్తూ.

రాముడు "నాకు తెల్దు! నీవే సెప్పిరా, మాబాఽ..." అని అన్నాడు ఠక్కున.

ఈనల్ని వంచి వాటి కో ఆకారాన్నయితే తెస్తున్నా రాముడి మనసు మాత్రం ఎంత సేపూ అవి అమ్ముడయితే వచ్చే డబ్బుల మీదే ఉంటాది. ఓ పది రూపాయలొ స్తే, అయిదు రూపాయలివి తను పనిచే సే దానికి ముడి సరుకులకని, మూడు రూపాయలవి ఇంటి సరుకులకని, ఆ మిగతావి చంటోడు పుట్టినప్పుడయిన అప్పు తీర్చడానికనే, చిన్నదాన్ని ఓ ఇంటిదాన్ని చేయటం కోసమో జాగ్రత్త చేదామని అనుకుంటుంటాడు.

చంటోడి అప్పుకన్నా, చిన్నదాని పెళ్ళి గురించే ఈ మధ్య విపరీతంగా ఆలోచిస్తున్నాడు. ఎందుకంటే, రాముడి పెద్ద కూతురు వాళ్ళయ్య చేయబోయే పెళ్ళిమీద ఎన్నో ఆశలు పెంచుకుంది. ʻసీరియల్‌గా మరెన్నో కలలుకూడా కంది. కానీ, రాముడి చేతిలో నాలుగు డబ్బులు పోగయేసరికి, గుడిసెలో వాళ్ళకికూడా ఏదో ఒక రోగం పొగై ఆ డబ్బుల్ని కాస్తా హరించే సేవి. డబ్బులు పోగుచేస్తున్నకొద్దీ సమస్యలు తీరడం లేదు సరికదా "మందులు వాడుతున్నకొద్దీ ముదిరిపోయే కాన్సర్ వ్యాధిలా" కొత్త అప్పులు పుట్టుకొచ్చేవి. దాంతో నలుగుర్లా తనూ ఓ ఇంటిదాన్నవుతా ననేది కల్లే నని తీర్మానించుకొని, ఓ వేటగాడు వి ʻసిరిన అందమైన వలలో చిక్కుకుపోయి కొంత దూరం ప్రయాణించేకగాని తెలుసుకోలేకపోయింది, తను ఆశించిన గమ్యం అది కాదని, తన గమ్యాన్ని చేర్చే దారి వేరే అని. భూమి గుండ్రంగా ఉందనేది అప్పటికి స్వయంగా తెలుసుకున్నప్పటికీ, మరి వెనక్కి వచ్చి తండ్రికి ముఖం చూపించే ధైర్యం లేక, మధ్యలోనే ప్రాణాలు విడిచే ʻసింది.

అందుకే ఈమధ్య చంటోడి అప్పుకన్నా చిన్నదాని పెళ్ళి గురించే ఎక్కువగా ఆలోచిస్తున్నాడు. అయినప్పటికీ, ఎన్నికలలో విజయమే పరమావధిగా పెట్టుకొని ప్రజల ముందుంచే ఆకర్షణీయమైన పథకాలు పార్టీ పేపరులో కొచ్చినా, పథకాలు అమల్లోకి రానట్లు, రాముడి మ ʻస్తిష్కంలో కూడా చిన్నదాని పెళ్ళిమీద వేస్తున్న పథకాలు పురిటిలోనే సంధి కొట్టేస్తున్నాయ్. ఓ నిర్దిష్టమైన సబ్జెక్టు మీద, కావల్సిన డేటాతో ఫీడ్ చేయబడిన కంప్యూటర్, మరింక దేనినయినా రి ʻసీవ్ చేసుకున్నా సొల్యూషన్ చెప్పకుండా మెమొరీలో పెట్టేసుకున్నట్లు, రాముడి మ ʻస్తిష్కంకూడా మరింకేటికీ సమాధానాలు చెప్పడం మానే ʻసింది. కనీసం మెమొరీలోనయినా పెట్టుకోకుండా మల్లన్న అడిగిన దానికి "నాకు తెల్దురా, మాబాఽ" అంటూ అందుకే సమాధానమిచ్చింది రాముడి మనసు.

అది విని "ఓ సేత్రా! కస్టాల్తో నీ బుర్ర మొద్దుబారి పోనాదిగానీ, అమాత్రం యాదులేదా? సూడూ...పోయిన్నెలలో ఎవులో మంతిరి గా రెలిపోవ స్తుండ్రని, మన పేటమీదగానే ఎల్తారని, మునస్పాల్టీవోల్లు తెల్లని పిండిలాంటిది పేట పేటంతా జల్లినప్పుడు, దీన్లాగే తెల్లగా ధగధగలాడ లేదురా?" అంటున్న మల్లన్నని-

"ఔన్రన్నయ్య! బజార్లపడిన దీన్లాగే, ఆ మర్నా

9-1-85

డుకీ మళ్ళీ మన పేటైపోనాది గందా! మన బోటో లేసుకున్న తెల్ల బట్టలు ఎంత సేపని తెల్లగుంటా యిరా- మన పిచ్చిగానీ. ఇగో ఈ గంజి తాగండి..." అంటూ కాసిని గంజినీళ్ళని రెండు లొత్తలువడిన గిన్నెల్లో పోసి చెరోటీ అందిస్తూ కట్ చేపేసింది రాముడి భార్య.

గంజి తాగేసి, తయారుచేసిన పూలసజ్జల్నీ, ఎలుకల బోనుల్నీ భుజాన వేసుకొని బజార్లో కెళ్ళాడు రాముడు. గంజి తాగిన మల్లన్న చుట్ట ముట్టించుకొని, అది నాలుగు పక్కలూ కాలేవరకు నోట్లో తిప్పుతూ, ఆపై అగ్గి ఉన్నవైపు నోట్లో అడ్డంగా పెట్టేసుకొని, మంచంమీద మేను వాల్చాడు.

అది రోహిణీ కార్తె! ఎండలు! మంటల్నెగజిమ్మే ఎండలు! ఎండలు!!

గాడ్పులు! ఊరంతా ఉమ్మడిగా తగలబడిపోతున్నట్లుగా గాడ్పులు! వేడి వేడి గాడ్పులు!

ఆ గాడ్పులలో, ఆ చెట్టు నీడలో, వీచే గాడ్పుల వేడిని సహితం మరచి నిద్రపోతూంది ఓ అరవై ఏళ్ళ ముసిల్ది. గుడిసెలో గుమాయించేస్తుండడంవలన, కానుకున్న గంజినీళ్ళతో చెట్టు క్రింద కొచ్చి "హుష్...హుష్..." మంటూ చెట్టుమీది కాకుల్ని తగులుకుంటూ కూర్చుంటున్నాడు సింహాద్రి. సింహాద్రికి కొంచెం దూరంలో, సిగను ముడివేసి, చీరను అదో చిత్రమైన పద్ధతిలో కాలిపిక్కలు కనిపించేలాగ కచ్చావేసి బిగించి, వడ్లు దంచుకుంటున్న రంగమ్మ నిండుగా, పుష్టిగా, వడ్డాది పాపయ్యగారి బొమ్మలా కనిపిస్తూంది. దంచుతున్న రోకటి పోట్లకు అనువుగా ఆమె వయసు పొంగులు తాళం వేస్తూ, మహదేవన్ సంగీతాన్ని మరపిస్తూంది వీళ్ళందరికీ కొంచెం దూరంలో సిగరెట్టు పాకెట్ ముక్కలతో చీట్లపేక ఆడుకుంటున్న గుంటల చిలిపి తగాదాల్తో అప్పుడప్పుడా ప్రశాంత వాతావరణం భంగపడుతుంది.


మొత్తంమీద కూలి చేస్కొని బ్రతుకులీడ్చే వాళ్ళకు ఆ చెట్టు నీడ-

అధునాతన అమరికలతో ఉన్న వో పెద్ద ఎయిర్-కండిషన్డ్ మేడ.

ఆ మేడలో, అందరూ ఆదమరచి ఉన్న ఆవేళప్పుడు కలకలం పుట్టింది. గుంటల చిలిపి తగాదలవలన కాదు. గంగులు రావడంవలన. వచ్చీ నరానరి చెట్టుమీద చెయ్యి వేయడంవలన. దానిని చూసిన గుంట డొకడు నరానరి ఆ వార్తను పడుకున్న మల్లన్న చెవిలో ఊదేయడంవలన కలకలం పుట్టింది.

గంగులు ఆ పేటలో ఉన్న వాళ్ళందరికంటె నల్లగా ఉంటాడు. అంతకన్నా నల్లగా ఉన్న బనీను వేసుకుంటాడు. దానిమీద దేదీప్యమానంగా కాగడా బొమ్మ వెలుగుతుంటాది. దానికి తీసిపోకుండా నోట్లో ఎప్పుడూ పాడీ వెలుగుతుంటాది. నల్లని చీకట్లను చీల్చుకువచ్చే ఎర్రని సూరీడులా, నల్లని మెడలో ఎర్రని చేతిరుమాల నెక్ టైతో ఉంటాడు.

సినిమా టిక్కెట్లు బ్లాక్‌లో అమ్మడం, ఎలక్షన్లలో దొంగ వోట్లు ఫ్లబ్బిక్కుగా వేయించడం, లాటరీ బల్లలకి, పేకాట క్లబ్బులకి బాడీ గార్డులా పదిమందిని వెనక వేసుకొని తిరగడం, ఒంట్లో కొవ్వు పెరిగిపోయినప్పుడల్లా ఏ ముండ దగ్గరికో వెళ్ళడం, అప్పటికీ కరగకపోతే నలుగురితోనూ గొడవలు తేవడం, నాలుగు తన్ని, మరో నాలుగు




తన్నించుకోవడం...ఇదీ గంగులు రొటీనుగా చేసే పని.

అయితే, దానికి భిన్నంగా, ఎండలో ఆవేళప్పుడటుగా వచ్చి, చెట్టుకొమ్మ నొకదానిని తెంపి ఆకుల్ని ఒక్కొక్కటిగా దూస్తూ, కచ్చావేసిన రంగమ్మ రంజైన వయసు పొంగుల్ని రెప్పవేయకుండా చూస్తూ కలకలం పుట్టించాడు.

తనవైపు కాకుండా, తన ఒంటి ఒంపుసొంపుల్ని సూటిగా చూస్తున్నట్లు గమనించిన రంగమ్మ 'దొంగనచ్చినోడెట్టా సూత్తుండో సూడు. అట్టాంటోడికి మరింక సూపు లేకుండా సూసియాలో సూపు...' అని లోలోన తిట్టుకుంటూ, "ఏరా? నీకేం పోయాకాలంరా...దాని కొమ్మ లిరుత్తుండావ్..." అంటూనే దంచుతున్న రోకలితో గంగులుమీది కొచ్చింది.

"ఏరా? కండకావరంగుందేట్రా...నా గైరమ్మ మీద సెయ్యేశావ్..." కోపంతో నరాలన్నీ పురెక్కిపోగా, ఒళ్ళు తెలియని ఆవేశంతో వచ్చాడు మల్లన్న.

"ఔన్రా. కావరంగానే ఉంది. నువ్‌గాని తీరుత్తావేటి?..." సమాధానం చెప్పింది మల్లన్నకే అయినా, నిన్నే అడుగుతున్నా నన్నట్లు రంగమ్మవైపో విషపు చూపు చూశాడు. మళ్ళీ వెంటనే మల్లన్నవైపు తిరిగి "అయినేట్రా దీనిమీద సెయ్యేస్తె, నీ ఒంటిమీద దుడ్డు పడ్డట్టు గింజూకుంతున్నావ్..." అన్నాడు గంగులు.

గంగులన్న దాంట్లో అసత్యమేమీ లేదు. చెట్టుకొమ్మ ల్నెవరైనా విరిస్తే, మెడలు విరిగిన కోడిపిల్లలా గింజూకుంటాడు. దెబ్బతిన్న చిరుతపులిలా విరుచుకు పడతాడు. ఆ చెట్టుకొమ్మల్లో వాడి గైరమ్మ అంతిమ శ్వాస దాగుందని, ఆ చెట్టు రెమ్మల్లో వాడి పెళ్ళాం తీయని నవ్వులు ప్రతిబింబిస్తున్నాయని ఓ ప్రగాఢ నమ్మకంతో పాటు, నలుగురికీ నీడనిచ్చే చెట్టంటే పూజ్యభావం కూడా ఉంది. అందుకే దాని నంత పవిత్రంగా చూసుకొనే మల్లన్న మరింత కోపంగా "ఔన్రా-నా ఒంటిమీద దుడ్డు పడ్డట్లే అవుద్ది. సెట్టిలువ తెలీని నీలాంటి పశువుకి ఏం చెబితే మాత్రం తలకెక్కుద్ది?" అన్నాడు.

పండితుణ్ణయినా పామరుణ్ణయినా, ఆడదాని ముందు అవమానపరిస్తే, తల కొట్టేసినట్లు బాధపడ్డం, నీ అంతటి ఘనుడు మరెవరూ లేరని అందల మెక్కిస్తే ఏకంగా ఎవరెస్టు శిఖరాన్ని ఎక్కినంత విజయగర్వాన్ని పొందడం అలవాటే కదా!

మల్లన్న గంగుల్ని పశువుతో పోల్చినందుకు బాధపడలేదు. బాధపడే హృదయమూ లేదు. కానీ రంగమ్మ ముందు తనను పశువును చేశాడనే పౌరుషం ఉంది. ఆ జోరులో ఉచితానుచితాలు మరిచి పశువులా ప్రవర్తించే అలవాటూ ఉంది. అయితే ఎంత జోర్లో ఉన్నా, మల్లన్నని గౌరవించే మంచి లక్షణం కూడా అంతర్లీనంగా ఉంది. అందుకే "ఒరేయ్! మాటలు మీరినారంతే, మీరన్నట్లు జంతువునే ఔతాన్రా! అయినా నానూ ఈ పేటోణ్ణేరా. నాకూ అక్కున్నాదిరా. మీ నోటి కొచ్చినట్లు కూయడానికి మీరే నేట్రా ఇక్కడుంది?" అన్నాడు వస్తున్న కోపాన్ని అణుచుకుంటూ.

దానికి మల్లన్న "సెపోసి-పే టూ సెత్తక. పేట్లో ఉన్నంత మాత్రన, దీన్ని మొండిదాన్ని సేసెయ్యాలనుందా ఏటి? ఆ మాట కొత్తే, ఒరేయ్, దీన్ని నాటింది, ఇంతదాన్ని సేసింది నాన్రా. దానొంటిమీద సెయ్యేయ్యడానికి యేరేవోడెవడికీ అక్కు నేదురా" అన్నాడు.

దానికి సమాధానంగా "సాలు సాల్లేరా. యాదిలొ దిలీసిన గుంట, రోడ్డున నాటేసిన సెట్టు ఎవుడికీ అక్కరలేనంత దాకేరా పెంచినోడిది. ఆ తరవాత ఎవుడేం సేసినా ఒల్లకుండాల్సిందే" అన్నాడు గంగులు.

కోపాన్ని కోపంతో ఎదుర్కొంటే లాభంలేదని గ్రహించిన మల్లన్న సున్నితంగా గంగులు అంతరంగంలో నిద్రావస్థలో ఉన్న అసలు మనిషిని తట్టి లేపి, చెట్టు విలువను బోధపర్చడానికి ప్రయత్నించసాగాడు. "నిజమేరా! ఒల్లకుండాల్సిందే. అలాగని నల్గురూ నాలుగు కొమ్మ లిరిసి దాన్ని మొండి దాన్ని సెయ్యడంలో ఏమయినా నాభం ఉందా? అది మీ అందరికీ సెందాలనేరా దాని కొమ్మ లిరొద్దంతున్నాను."

గంగులు మౌనంగా వినసాగాడు.

"ఒరేయ్! జాగర్త గినుకోరా. ఇది తను కాలిపోతూ మనకి దేవ సూపించే జోతిరా. తను ఎండలో మండిపోతూ, మాడిపోతూ మనకి నీడనిచ్చే గొప్ప తల్లిరా ఇది. మనకి దేవ సూపించే జోతిని మనమే ఆర్పుకుంతాముర! ఉన్నోడు బక్కల్ని కట్టే పాకల సిటం నిల్సుంతే సాల్- ఆటికన్నా అన్నేయంగా మనల్ని సూస్తుంట్రు కదా. మరీ తల్లున్నాదంతే ఏ ఎలప్పు డే కులపోడొచ్చినా అందరికీ సమానంగానే తన నీడని పంచిస్తుంది కద్రా! మరి అట్టాంటి ఘనమైన సెట్టును నలుగురూ నాలుగు కొమ్మ లిరిసి సంపుకుంతారట్రా?..."




భాస్కరుని నుమివెచ్చని కిరణ కరాల కౌగిలిలో గమ్మత్తుగా కరిగే హిమబిందువుల్లా. గంగులు అంతరంగంలోని అజ్ఞానపు పొరలు క్రమ క్రమంగా కరిగిపోసాగాయ్.

"గంగులూ... నే నంటే పడిచచ్చే నా గైరమ్మ, జబ్బుచే °సి ఈ సెట్టు కాడ నచ్చిన కాడ్నుండి, నా కన్న కొడుకు రంగణ్ణి తల్లినై, తండ్రినై ఈ సెట్టుకాడే కదరా అణ్ణి సాకింది. ఆడు నీలోనుకోనంటూ ఈ సెట్టు నుట్టూ తిప్పించి నన్నాటపట్టించినపుడల్లా, అణ్ణి బుజ్జగించి, దీన్నిడ్నే నీలో °సి వోణ్ణి. మటటేల కూడు తిననని మాలాం సే °సినపుడల్లా, ఎన్నిట్లోని నందమటని దీని కొమ్మల నందుల్లో నుండి నూపించి గోరుముద్దలు తినిపించీ పెద్దోడ్ని సే °సినాద్రా. కానీ, ఈ సెట్టు మీది పచ్చినాగే, రెక్క లొచ్చి నాయనే నంబడంతో ఆడు నన్నిడి సెల్లిపోయినా, పెంచిన మమకారానికి కట్టుబడి ఇది నా కాడే ఉండిపోనాద్రా. ఇదీ మణి సే అయితే, దీని కడుపులోనూ మాయే నూద్దుద్రా. దీన్ని నూనుకున్నపుడల్లా °సిన్ననాటి తీపి గురుతులన్నీ యాదొచ్చి కడుపు తరుక్కుపోద్రా! గుండె సెరువైపోద్దిరా!" అంటూనే నుడులు తిరుగుతున్న దుఃఖాన్ని మరి ఆపుకోలేక వలవలా ఏడ్చేశాడు మల్లన్న.

మల్లన్న చెప్పినట్లు ఆ చెట్టు మొదల వాడి భార్య గైరమ్మతోనూ, కన్న కొడుకు రంగడితోనూ గడిపిన పాత రోజుల తీపి అనుభవాలు పాతిపెట్టబడి ఉన్నాయ్. ఆ చెట్టు గత స్మృతుల ప్రవాహానికి మల్లన్న వేసుకున్న గట్టు. ఒక్కొక్క మారు ఆ గట్టు తెగి, వెల్లువలా పెల్లుబికే ఆలోచనా ప్రవాహంలో కొట్టుకుపోవడం మల్లన్నకు అలవాటే.

నాగస్వరం విని పుట్టలో నుండి బయటకొచ్చిన నాగు పాములా, మల్లన్న గద్గద స్వరాన్ని విన్న గంగులు అంతరంగంలోని అసలు మనిషి బయటకొచ్చేశాడు. "ఊరుకోరా? నీ మనునులో దీని కింత సోటుందని, అనలిదింత గొప్పదని నాకు తట్టనే లేదురా ఎప్పుడూను. ఈ యాల నుండీ నేనే కాదురా, ఏ నంజికొడ్నీ ఈ సెట్టు మీద సెయ్యెయ్య నీద్రా. యా యాల్టి నుండి ఇది మకు గైరమ్మ సెట్టే కాదు! నిన్న మొన్నటిదాకా మా మద్దినే ఉంటూ మాయమై పోయిన మాగైరమ్మవ్వ! దీని గురించి నీవింక °సింత సెయ్యకురా! ఈ ఒక్క పాలికీ నా తప్పు సెమించరా" అని తప్పు ఒప్పుకొని, రంగమ్మ ముందు మరి నిలవలేక మౌనంగా వెళ్ళిపోసాగాడు గంగులు.

గంగులు మరి పోయాడంటే రంగమ్మకి నమ్మబుద్ధికాలేదు. ఆడు మెత్తగా మాట్లాడుతూనే కక్ష తీర్చుకోవటాని కేదో నాటకం ఆడుతున్నా డనుకొంది. అందుకే, "సమయానికి °సింతాలు బావ లేకపోసాడు. నేకపోతేనా... ముక్కలు ముక్కలయే లా నాలుగిచ్చుకుంతే సరిగ్గా తెలిసొచ్చేది సెటంటే ఏటో!" అని దంచిన వడ్లన్నీ ఏరుకోవడానికి వెళ్ళిపోబోతున్న రంగమ్మని ఆపి-

"ఏటే, రంగమ్మా... నీ పిచ్చిగానీ, మణి °సిని బాదీ °సినంత మాత్రాన బుద్దొచ్చేత్తాదా? అడి సేతా తప్పు సేయించేది ఆడి మనును. సేతనైనోడె వడైనా, తప్పు సేయించిన మనునును బాది, మణి °సిని మార్సాలే!..." అని హితబోధ చే °సి, మళ్ళీ మంచం మీద మేను వాల్చాడు మల్లన్న.

దంచిన వడ్లన్నీ జాగ్రత్తగా ఏరుకొని గుడిసెలో కెళ్ళిపోయింది రంగమ్మ.

ఊరంతా తిరిగొచ్చిన రాముడు చేతిలోని నూకలు పెళ్ళానికిచ్చి, ఉస్సురుమంటూ చతికిలబడ్డాడు చెట్టు క్రింద. క్రమక్రమంగా వెలుగునంతట్నీ పొట్టన పెట్టుకొని, అది చాలక ఊరు మీద పడింది 'చీకటి దయ్యం'.

× × × ×

కాలగమనంలో ఒక రోజును పెంచి, ఆయుః ప్రమాణంలో ఒక రోజును తుంచి వెలుగును విరజిమ్ముకుంటూ మళ్ళీ సూర్యు డుదయించాడు. అలవాటుగా చెట్టుమొదల నిలబడి దండం పెట్టుకుంటున్న మల్లన్న దగ్గరికి పరిగెత్తుకుంటూ వచ్చిన గుంట డొకడు, "తాతా...తాతా...ఎవులో ఎలిపోవచ్చి కొంపలన్నీ పీకిస్తుంద్రు. అపుడే °సింతాలి గోడి కొంప, °సింహాద్రి గోడి కొంప పీకేనుంద్రు" అని చెబుతున్న గుంటడి మాటలు పూర్తి కాకముందే చెట్టు దగ్గరికి వచ్చింది ఓ బృందం.

"రోడ్డుకు మధ్యలో, ట్రాఫిక్‌కు అడ్డంగా ఉన్న ఈ చెట్టు కూడా తీ °సియండి" అని, చెట్టును చేరిన బృందానికి ఆర్డరు జారీ చే °సింది పోనీలం సూటులో ఉన్న అధికారి. ఆర్డరు వినడమే తడవు, చెట్టు దరి చేరబోతున్న ఆ బృందాన్ని అంతవరకూ మౌనంగా చూస్తున్న మల్లన్న—

"ఆగండెహె! మీ పాణాల మీ దాశ లేనోడే సెయ్యెయ్యండి సెట్టుమీద. మకు నిలువ నీడ లేకుండా సే °సిన నయిస్తాం గానీ, మాగైరమ్మ తల్లినేమయినా సే °సింద్రా...మీ పాణాలు తీస్తాం జాగర్త" అన్నాడు పూనకం వచ్చిన వాడిలా కోపంతో ఊగిపోతూ. ఈ వార్త క్షణాలమీద తెలునుకున్న గంగులు బృందం పొడవైన బాణాకర్రలతో మల్లన్నకి కొండంత సపోర్టుగా వెనక నిల్చుంది.

మల్లన్ననూ, వాడి వెనుకనున్న గంగులు బృందాన్నీ చూ °సి 'ఛీ...ఈ మూ ఢనమ్మకస్తులతో వచ్చిన చిక్కే ఇది. తమ ప్రాణాలు పోతున్నా సహిస్తారు గాని, తమ నమ్మకాలకు పెట్టుపడుతుందంటే, ప్రాణాలు తీయడానికైనా వెనుకాడరు. ఎవడి మట్టుకు వాడు రేపు వీళ్ళంతా మరో చోటికి పోయినప్పుడు నెమ్మదిగా ఈ చెట్టును తీయించవచ్చులే. వీళ్ళతో పాటు ఆవేశానికి పోతే, ఒరిగేది రక్తపాతమే తప్ప, జరిగేదేమీ ఉండదు' అని తనలో తానే ఓ నిర్ణయానికి వచ్చిన ఆ నీలంనూటు పసుపు రా °సి, కుంకుమ పెట్టబడి చాలా పరిశుభ్రమైన వాతావరణంలో ఉన్న ఆ చెట్టునూ, మల్లన్ననూ, గంగులు బృందాన్నీ చూ °సి మరోలా అనుకొని, చెట్టును తీయించే ప్రయత్నాన్ని వాయిదా వే °సి, స్లమ్స్ అన్నీ క్లియర్ చే సే °సి వెళ్ళిపోయిం దా బృందం.

తన గైరమ్మ బతికి బట్ట కట్టిందనే విజయోత్సాహంలో తనకు నిలువ నీడ లేకుండా పోయిందనే బాధే లేదు మల్లన్నకి. కానీ, పేటలో ఉన్న వాళ్ళంతా ఒక్కొక్కరుగా వచ్చి ఎన్నెన్నో శాపనార్థాలతో విరుచుకుపడుతున్నారు మల్లన్న మీద.

అంతకు క్రితం వరకూ మల్లన్న దేవుడు వాళ్ళందరికీ. మల్లన్న చెప్పిందే వేదం. కానీ ఇప్పుడు మాత్రం మల్లన్న దేవుడు కాడు. ఛండాలుడు. మల్లన్న చెప్పేది వేదం కాదు; వితండవాదం.

ఔను మరి ! గుడి సెలన్నీ మరో పది రోజుల్లో తీ సెయ్యండని పది రోజుల క్రిందటే అటుగా వచ్చిన ఆ నీలంనూటు చాలా మర్యాదగా చెప్పాడు. కానీ వాళ్ళు వినలేదు. మల్లన్న వాళ్ళని విననియ్యలేదు. కొత్తగా వొచ్చిన పెతీ ఆపీసరూ

ఇలా వొచ్చి బెదిరించడం మామూలేనని వాడి నోరు మూయించి. వాడి మూనాన వాణ్ణి ఉంచేటట్టు•చేసేదీ 'మామూలే' నని అన్నాడు.

అదే-పేటలో ఉన్న వాళ్ళ కోపం అంతాను. వాళ్ళు చెప్పినప్పుడే పిల్లా. పిచ్చుకల్తో దిక్కులేని వాళ్ళమవకపోదుం అన్నారు. అంటూనే ఇదంతా నీవే చేశావని మల్లన్నని తిట్టుకుంటున్నారు. తిట్టుకుంటూనే మూటా ముల్లే సర్దుకుంటున్నారు.

తనని మూకుమ్మడిగా అందరూ కలిసి తిడుతున్నా మల్లన్న బాధపడటం లేదు. మౌనంగా వాటినేమీ పట్టించుకోకుండా ఆ గైరమ్మ వేప చెట్టును చూసుకుంటూ నిల్చున్నాడు.

ఎవరి దారిన వాళ్ళు పోతున్నట్లు 'విధి' కూడా పోవడం మానేసి. మల్లన్నపై చిన్న చూపు చూసింది. ఫలితంగా స్పీడుగా వస్తున్న మోటార్ బైక్ రోడ్డు మీద చిందర వందరగా ఉన్న కమ్మల్ని, కర్రల్ని తప్పించుకోబోయి, నిల్చుని చెట్టు క్రింద నిల్చొని ఉన్న మల్లన్నను గుద్దేసింది. వేరే దారేదీ లేక, ఆ మోటార్ బైక్ మల్లన్నను హాస్పిటల్‌కు చేర్చింది.

×× ×× ××

ఆ ఆలోచనలతో ఇహం మరిచిన మల్లన్న గుడి దగ్గర జనం చేసిన ఆర్భాటంతో ఈ లోకంలో కొచ్చాడు.

అప్పుడే ఆగిన అందమైన కార్లో నుండి ఛెయిర్మను బాబు చాకలి బానలాంటి పొట్టతో బయటికొచ్చేడు. వచ్చి సరాసరి గుడిలో కెళ్ళిపోయాడు. గుడి దగ్గరున్నది మూడు క్షణాలే ! ఆ మూడు క్షణాల్లోనే ఎన్నో ఆజ్ఞలు జారీ చేశాడు. ప్రసాదం రేటు పెంచమన్నాడు. ధర్మ దర్శనాన్ని పూర్తిగా తీసెయ్యమన్నాడు. ఇంకా భక్తులు గుడి దగ్గర నిల్చొని ఉండేలా మరో రెండు వరుసలు పెంచమన్నాడు.

వెనక వందిమాగధులు, ఆలయ ధర్మకర్తలు చేతులు కట్టుకుని నడిచి వస్తుంటే వాళ్ళ ముందు విలాసంగా గైరమ్మ దర్శనం కోసం బారులు తీరున్న భక్తుల వంక చిద్విలాసంగా చూస్తూ నడుస్తున్నాడు ఛెయిర్మన్ బాబు.

చూస్తున్న మల్లన్న రక్తం ఉరకలు వేసింది. పరుగులు తీసింది. వడివడిగా అడుగులు వేసింది. కొండను కుందేలు ఢీకొన్నట్లు. ఛెయిర్మన్ బాబుని మల్లన్న ఢీకొన్నాడు.

"ఒరేయ్... ఫుండాకోరు నాకొడకా... నా గైరమ్మని నీ యాపారానికో ఆట బొమ్మలాగా వాడుకుంతావా ? పది మందికి నీడ నిచ్చే ఈ గైరమ్మ సెట్టు నీ ఇంట్లో రూపాయలు కాసే సెట్టను కుంతున్నావేట్రా... ఒరేయ్... పెజలు ఎర్రోళ్ళా ! ఆ వెర్రితనమే నీ యాటలు సాగిస్తూందిరా"...

ఆశ్చర్యం ! ఆశ్చర్యం !!

ఛెయిర్మన్ బాబు గతుక్కు మన్నాడు.

ఛెయిర్మన్ బాబే గతుక్కు మనడంతో మిగిలిన వాళ్ళూ గతుక్కు మన్నారు. ఆశ్చర్యంలో నుండి తేరుకోవడానికి చాలా సేపు పట్టింది అందరికీ.

కానీ, ఛెయిర్మన్ బాబు గ్రహించేశాడు. చెట్టుకూ. వీడికీ ఏదో సంబంధముందనీ గ్రహించేశాడు. అయినా తన కేమీ పట్టలేనట్లు. తిడుతున్నది తనను కానట్లు. వాడే పిచ్చెక్కి తనకు తానుగా అరుస్తున్నట్లు మౌనంగా నడుస్తున్నాడు. నటిస్తున్నాడు.

నానా శాపనార్థాలతో తిట్టుకుంటూనే వస్తున్నాడు మల్లన్న.

ఛెయిర్మన్ బాబు గంభీరంగా కార్లో కూర్చున్నాడు. కూర్చుంటూ, "అడ్డమైన ప్రతి వెధవనీ గుడి దగ్గరికి రానివ్వకండి" అన్నాడు. అంటూనే డోరు వేసుకుంటున్నాడు.

తిడుతూ మల్లన్న పక్కనే ఉన్నాడు.

ఎపుడూ ఒయారంగా మూసుకునే డోరు ఈ మారు విసురుగా 'దభాల్న' పడింది-పక్కనే ఉన్న మల్లన్నని ఫడీల్‌మని గుద్దుకుంటూ. కారు కదిలిపోయింది. డోరు విసురుగా తగలడంతో మల్లన్న శరీరాన్ని మోస్తున్న కర్రలు కదిలిపోయాయి.

మల్లన్న పడిపోయాడు ప్రక్కనే ఉన్న రాయి మీద.

లోపల గైరమ్మ తల్లి గుడిలో కొబ్బరికాయ ఒకే దెబ్బకు రెండు పేడులయింది.

బయట మల్లన్న తల రాయి మీద మోయడంతో రెండుగా చీలింది.

కొబ్బరి నీళ్ళు గైరమ్మ తల్లి శిరస్సు మీద పడ్డాయి.

మల్లన్న శిరస్సు నుండి రక్తం రోడ్డు మీద పడింది.

చెదరి పోయిన భిక్షగాళ్ళందరూ గుంపుగా గుమికూడారు.

గుంపుగా ఉన్న ఆలయ ధర్మకర్తలందరూ చెదిరిపోయారు.

ఇక.చేసేది లేక, గుంపులో ఉన్న భిక్షగాళ్ళలో నలుగురు నలుపక్కలా పోయి "దిక్కు లేనోడు సచ్చిపోనాడు బావ్ ! దరమం సెయ్యండి బావ్" అంటూ డబ్బులు దండుతున్నారు.

గుడి దగ్గర ఛండాలుడి శవం ఉండటానికి వీల్లేదంటూ తీసెయ్యమంటున్నారు.

ధర్మకర్తల మాట వినకుండా డబ్బులు దండుతునే ఉన్నారు భిక్షగాళ్ళు.

భిక్షగాళ్ళకీ, ధర్మకర్తలకీ ఘర్షణ జరుగుతునే ఉంది.

సామాన్య మానవునికీ- అందులోనూ కూలివానికి అనలేమీ అందుబాట్లో లేని 'ప్రాథమిక హక్కులు' లాగే చిరిగిపోయిన చొక్కా మల్లన్న శరీరాన్ని పూర్తిగా కప్పలేకపోతున్నా జరిగిన ఘోరాన్ని చూసి సహించలేక మల్లన్న మీద పడి మౌనంగా రోదిస్తున్నట్లు, గాలి ఆగిపోవడంతో, కొమ్మల్ని స్థిరంగా నిలిపేస్తూ, మల్లన్నకు పూర్తిగా తన నీడనిస్తూంది ఆ గైరమ్మ వేప చెట్టు.×××

